بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 03.11.2023 (Telugu)**

# తహ్రీకె జదీద్ ఆరవ కార్యాలయ ఆరంభ శుభ ప్రకటన,
# 89వ సం॥లో జమాఅత్ సభ్యుల ఆర్థిక త్యాగాలతోపాటు 90వ సం॥ ప్రకటన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 03.11. 2023 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, టిల్ఫోర్డ్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ○ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ○ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ○ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా, ఆలె ఇమ్రాన్ సూక్తి 93ను పఠించి, దాని అనువాదం వినిపించిన తర్వాత హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రవచించిరి. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు మీకు ఇష్టమైన దానిని అల్లాహ్ తఆలా మార్గంలో ఖర్చు చేసినప్పుడే పుణ్యపు ఉత్తమ ప్రమాణాలు లభిస్తాయని ఈ సూక్తిలో అల్లాహ్ తఆలా స్పష్టం చేశాడు.

దీనిని వివరిస్తు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మీకు ఇష్టమైన ధనము, వస్తువులను అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేయనంత వరకు మోక్షము దరి చేర్చు నిజమైన పుణ్యమును మీరెన్నటికి పొందలేరు. మరో చోట ఇట్లనిరి. ధనమును ప్రేమించకూడదు. అల్లాహ్ తఆలా ఇట్లనెను. మీరు ఇష్టపడుతున్న వస్తువులను మీరు అల్లాహ్ తఆలా మార్గంలో ఖర్చు చేయనంత వరకు మీరు స్వచ్ఛమైన పుణ్యమును పొందనే పొందలేరని అల్లాహ్ తఆలా సూచించెను. పనికిరాని, నిరుపయోగ వస్తువులను ఖర్చు చేయడంతో ఎవ్వరు పుణ్యము చేసినట్లు ప్రకటించుకోలేరు. పుణ్యపు ద్వారము చాలా ఇరుకుగా ఉంది. కావున నిరుపయోగ వస్తువులను ఖర్చు చేయడంతో ఎవ్వరు దానిలో ప్రవేశించలేరని గట్టిగా గుర్తుంచుకోండి. ఎందుకనగా ఎంతో ఇష్టమైన మంచి మంచి వస్తువులను ఖర్చు చేయనంత వరకు ఆత్మీయుని దశకు చేరుకోలేరు. బాధను భరించాలని, నిజమైన పుణ్యము చేయాలని ఆశించనిచో ఎలా సఫలం, విజయం లభిస్తుంది. ఇంకా ఇట్లనిరి. అనుచరుల (రజి) కు లభించిన స్థాయి వారికి ఉచితంగాని లభించిందా. తాత్కాలిక ఇబ్బందులను భరించనంత వరకు స్వచ్ఛమైన సంతోషమునకు కారణమగు అల్లాహ్ తఆలా ప్రీతి లభించదు. అల్లాహ్ తఆలా మోసానికి గురి కాలేడు.

దైవ ప్రీతిని పొందుటకు బాధను లెక్క చేయనివారు పవిత్రులు. ఎందుకనగా శాశ్వత ఆనందం, సదా సుఖ కాంతి ఆ తాత్కాలిక బాధ తర్వాత లభిస్తుంది. సారాంశమేమనగా ధనమును ఖర్చు చేయు ఈ అవగాహనను అల్లాహ్ తఆలా ఆదేశం మేరకు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మనలో కల్పించదలచిరి. ఇది జమాఅత్‌పై మరియు ప్రతి అహ్మదిపై అల్లాహ్ తఆలా గొప్ప ఉపకారము. ఈ విషయంను అర్థం చేసుకున్న వారు తమ ధనమును ధర్మ మార్గంలో ఖర్చు చేయుటకు సమర్పించిరి.

జమాఅత్ సభ్యులలో అధికులు తమకు అవసరమున్నను తమ ధనమును ధార్మిక అవసరాల

నిమిత్తం సమర్పిస్తారు. వేలాది ఉదాహరణలున్నాయి. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక స్థితిగతులు క్షీణిస్తున్నట్లు మనం చూస్తున్నాము. ప్రత్యేకంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు, అభివృద్ధి చెందిన దేశాల పరిస్థితి కూడ గతం వలె లేదు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కూడ పరిస్థితులను చాలా వరకు చెడగొట్టెను. ఇంకా ఈ దేశముల రాజకీయ నాయకుల అవినీతి సైతం పరిస్థితులను చాలా వరకు దిగజార్చెను. అయినను అహ్మదీలు తన ధమ త్యాగములో ముందుకే వెళుతున్నారు. ప్రాపంచికుని దృష్టిలో దీనిని అర్థం చేసుకొనుట కష్టమే. కాని ఈ త్యాగ ఫలితంగా అల్లాహ్ తఆలా శుభములు కనిపిస్తాయని గట్టి విశ్వాసమున్న వారికి తెలుసు. నవంబర్ మొదటి వారంలో తహ్రీకె జదీద్ క్రొత్త సంవత్సరం ప్రకటించబడుతుంది. కావున తహ్రీకె జదీద్ గురించి నేను కొన్ని సంఘటనలను ప్రవేశపెట్టుదును.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) తహ్రీకె జదీద్‌ను ప్రకటించినప్పుడు కొన్ని ఉద్యమాలను సూచించిరి. వాటిలో మహిళలు ధన త్యాగముల గురించి ఆభరణంలు చేయించుకోకండి లేదా తక్కువ చేయించుకొని త్యాగాలు చేయాలని తెలిపిరి. అప్పుడు కూడ నేడు కూడ స్త్రీలు త్యాగాలు సమర్పిస్తున్నారు. కొందరు స్త్రీలు తమ ఆభరణములన్నిటిని చందాలో సమర్పిస్తారు.

పేదలు తమ కడుపు మానుకొని చందాలిస్తారు. చాలా మందిని అల్లాహ్ తఆలా అనుగ్రహిస్తాడు. ధనికులు కూడ ప్రభావితులు కావలెను, తమ త్యాగాల ప్రమాణమును పెంచుకోవలెను. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. తమ నెల ఆదాయంలోని 45 శాతం చెల్లించే పేదలు కూడ ఉన్నారు. కాని ధనికులు కేవలం ఒకటిన్నర శాతం చెల్లిస్తారు. ఇప్పుడు కొందరు పేదలు వంద శాతం కూడ చెల్లించేవారున్నారు. ధనికులు ఒక శాతం చెల్లిస్తారు. కనుక ఈ విధంగా పేదల త్యాగ ప్రమాణము చాలా ఉన్నతమైనది. కావున ధనికులు ఆత్మ పరిశీలన చేసుకోవలెను. అల్లాహ్ తఆలా ఎన్నడు అప్పు ఉంచుకోడని గుర్తుంచుకోండి. ఏడు వందల శాతం లేదా అంత కంటే ఎక్కువ పెంచి ఇస్తాడని పవిత్ర ఖుర్ఆన్‌లో ఉన్నది.

హుజూరె అన్వర్ గనీ బసావ్, చలావీ, తన్జానియా, గనీ బసావ్, నైజెర్‌తో సహా కొన్ని దేశములలో తహ్రీకె జదీద్ మైదానంలో త్యాగం చేసిన వారి కొన్ని ఉదాహరణలను ప్రవేశపెట్టుతు ఇట్లనిరి. ఒకప్పుడు వ్యతిరేకులు జమాఅత్‌ను అంతమొందించాలని గట్టిగా ప్రయత్నిస్తుండిరి. కాని చూడండి! అల్లాహ్ తఆలా నూతన అహ్మదీయుల హృదయంలో కూడ జమాఅత్ కొరకు త్యాగ కోరిక కలిగించెను. అనంతరం అనుగ్రహిస్తున్నాడు కూడ. ఈ వ్యతేరుకలు ఊదడంతో అల్లాహ్ తఆలా వెలిగించిన ఈ దీపం ఆరిపోతుందా! ఎంత కష్టపడినా సరే వ్యతిరేకులకు విఫలం, అపజయమే లభించును. జమాఅత్ ప్రపంచ నలు మూలలో త్యాగాల ఉదాహరణలను నెలకొల్పుతు పురోగతి చెందుతుంది. జమాఅత్‌కు విరుద్ధంగా నలు వైపుల నుండి ఉద్యమాలు కొనసాగుతున్నప్పుడు హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) తహ్రీకె జదీద్‌ను ప్రారంభించిరి. ప్రభుత్వ అధికారులు సైతం వ్యతిరేకులకు అండగా నిలిచిరి. ప్రచారము చేసి జమాఅత్‌ను పెంచుట, ప్రపంచంలోని ప్రతి దేశంలో అహ్మదియ్య జమాఅత్ ద్వారా ఇస్లాం పతాకంను ఎగుర వేయుట తహ్రీకె జదీద్ అసలు ఉద్దేశం. వీరు అహ్మదియ్య జమాఅత్ ద్వారా ఇస్లాంను స్వీకరించిన వారు. విశ్వాసం, నమ్మకం, త్యాగంలో ఉదాహరణలను నెకొల్పుటకు ప్రయత్నిస్తున్నారు. సంఘటనలు చాలా ఉన్నాయి. కాని వాటన్నిటిని ఇక్కడ ఇప్పుడు ప్రస్తావించలేను.

తహ్‌రీకె జదీద్ చారిత్రక నేపథ్యం గురించి మరి కొన్ని విషయాలను ప్రస్తావిస్తాను. జమాఅత్‌కు విరుద్ధంగా నలు వైపుల కుట్ర, పీడనము ప్రారంభమయ్యెను. ప్రత్యేకంగా ఇహ్రార్ పీడనము సృష్టించుటకు పూర్తిగా కష్టపడెను. అహ్మదియ్య జమాఅత్‌ను ప్రపంచంలో నామరూపాల్లేకుండా చేస్తామని నినాదము చేస్తుండిరి. ఖాదియాన్ నామరూపాల్లేకుండా చేస్తాము, ఖాదియాన్ పునాదులను తోడేస్తామని మాట్లాడు తుండిరి. తుదకు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం సమాధిని, పుణ్య క్షేత్రాలను కూడ అగౌరవ పరచాలనే కార్యక్రమాలు నిర్ణయించబడెను. ప్రభుత్వ అండదండలు కూడ వ్యతిరేకులకుండెను. అప్పుడు అంగ్ల ప్రభుత్వముండెను, పీడనమును ముగించే బదులు వారికి సహకరిస్తుండెను. కనుక ఈ పరిస్థితులలో హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు తఆలా అన్‌హు జమాఅత్‌కు ఒక ప్రణాళిక అందించి, ఇందులో ధన త్యాగము వైపు సూచించిరి. ఇది 1934 విషయం. వారు (రజి) ఇట్లనిరి. కొన్ని సార్లు త్యాగాలు చాలా కాలము వరకు చేయవలసి వచ్చును. స్త్రీలు, పిల్లలు కూడ ఇందుకు సిద్ధం కావలెను. ఇది కేవలం పురుషుల పని కాదు. స్త్రీలు కూడ తమ బాధ్యతలను అర్థం చేసుకోవలెను. అప్పుడు ఇది ప్రతి అహ్మదీకి అనివార్యం కాకుండెను. కాని వినమ్రత, విశ్వసనీయతతో కూడిన అసాధారణ భావాలను జమాఅత్ ప్రదర్శించెను. సారాంశమేమనగా వారు అధికారికంగా ఒక ఫండ్‌ను ప్రకటించి, ఇట్లు తెలిపిరి. మనం శత్రువుల కుట్రలకు సమాధానమివ్వవలెను. వారు (రజి) అప్పుడు జమాఅత్‌కు ఒక పిలుపునిచ్చి అందులో తమ సంస్కరణ, త్యాగ ప్రమాణమును పెంచుకోవాలని సూచించిరి. ధన త్యాగనకు కూడ పిలుపునిచ్చిరి. అప్పుడు తమ, తమ పిల్లల కడుపు మానించి త్యాగం చేయు ఏ ఉదాహరణను జమాఅత్ నెలకొల్పిందో దానిని అల్లాహ్ తఆలా ఎలా ఆమోదించాడనగా ప్రపంచంలో ప్రచారం కొరకు అసాధారణ మార్గములను తెరిచెను. త్యాగాలు వారి వరకే పరిమితం కాలేదు. నేడు కూడ అటువంటి ఉదాహరణలు మనకు కనిపిస్తాయి. ఇప్పుడే నేను కొన్ని సంఘటనలను ప్రస్తావించాను. అనగా వారు ధన త్యాగాలతో పాటు ధర్మం కొరకు తమ జీవితములను కూడ సమర్పించారు. సుదూర దేశములలో ప్రచారము చేయబడెను. కొందరు ఖైదీలుగా కష్టములను భరించవలసి వచ్చెను. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఆరంభములో పది సం॥ల కొరకు దీనిని పొడిగించిరి. అనగా 3 సం॥ల నుండి 10 సం॥లు చేసిరి. పది సం॥లు పూర్తి అయిన తర్వాత దీని ఉజ్వల ఫలితాలు వెలువడడంతో త్యాగాలు చేసేవారి కోరిక మేరకు దీనిని ఇంకా పొడిగించినందున ఇది శాశ్వత ఉద్యమంగా మారెను. ఇప్పుడు నేను ఆరవ కార్యాలయమును ప్రకటిస్తున్నాను. ఇక ముందు తహ్‌రీకె జదీద్‌లో పాల్గొనువారు ఆరవ కార్యాలయములో పరిగణించబడుదురు.

ఆరంభ వ్యక్తుల త్యాగాల ఫలితంగానే నేడు మనం అల్లాహ్ తఆలా సహాయ దృశ్యములను చూస్తున్నాము. అల్లాహ్ తఆలా దానిని ఆమోదించెను. నేడు కూడ క్రొత్తగా చేరువారు స్వప్నముల వలన ఈ ఉద్యమం, ధన త్యాగం వైపు దృష్టి సారిస్తున్నారు. ఇటువంటి కొన్ని సంఘటనలను నేను ప్రస్తావించాను. ఆ ఆరంభ త్యాగధనుల సంతానము కూడ నేడు తమ తాత ముత్తాతల త్యాగాలను గుర్తుంచుకొంటూ తాము స్వయంగా, తమ పిల్లలు ఆయా త్యాగాల పరంపరను కొనసాగించుటకు ప్రయత్నించవలెను. ఇలాగే అల్లాహ్ తఆలా శుభముల వలన స్వయంగా సైతం అధిక త్యాగం చేయవలెను.

హుజూర్ ఇట్లనిరి. మనకు కనిపిస్తున్న తహ్‌రీకె జదీద్ ఫలితములను కూడ నేను ప్రస్తావింతును.

మొదట్లో మనం ఖాదియాన్ నుండి బయటకు వెళ్లేవారము కాదు లేదా భారత దేశంలో కొంత వరకు వ్యాపించి ఉంటిమి. కానిప్పుడు ప్రపంచంలోని 220 దేశాలలో మస్జిదుల మొత్తం సంఖ్య 9300 కంటే ఎక్కువే. ప్రచార కేంద్రముల సంఖ్య 3400 కంటే అధికమే. ఇంకా దజన్ల కొద్ది మస్జిద్‌లు, ప్రచార కేంద్రములు నిర్మాణములో ఉన్నాయి. ముబల్లిఘీన్లు, ముఅల్లిమీన్ల సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా ఐదు వేల వరకున్నది. ఈ సంఖ్య ఇంకా పెరుగుతున్నది. అల్లాహ్ తఆలా కృపానుసారం పవిత్ర ఖుర్ఆన్ అనువాదం కూడ చేయబడుతుంది. 77 భాషలలో అనువాదంలు ప్రచురితమైనవి. లిటరేచర్ ముద్రించబడుతుంది. తహ్రీకె జదీద్ ప్రారంభమైన తర్వాత మొదలైన పనులెన్నో ఉన్నాయి. ఇందులో ఇతర చందాలు కూడ ఉన్నాయి. కాని తహ్రీకె జదీద్ గొప్ప పాత్ర కూడ ఇందులో ఉన్నది.

ఈ సం॥ అంతర్జాతీయ జమాఅత్ 17.20 మలియన్ పౌండ్ల త్యాగం సమర్పించు అనుగ్రహం పొందెను. అల్‌హందులిల్లాహ్. ఈ నగదు గత సం॥ కంటే 7 లక్షల 49 వేల పౌండ్లు అధికం.

మొత్తమ్మీద చందా పరంగా పాకిస్తాన్ మినహాయించి మొదటి పది జమాఅత్‌లు. జర్మనీ, ఇంగ్లాండ్, కెనడా, అమెరికా, మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్, ఆరవ నంబర్‌లో భారత్, ఆస్ట్రేలియా, ఇండోనేషియా, మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్ పదవ నంబర్‌లో ఘానా.

ఇండియాలోని 10 రాష్ట్రములు: ఒకటవ నంబర్లో కేరళ, తర్వాత తమిళ నాడు, కర్ణాటక, తెలంగాణ, జమ్ము మరియు కాశ్మీర్, ఒడిశా, పంజాబ్, బంగాల్, ఢిల్లీ, మహారాష్ట్ర. త్యాగాల ఆధారంగా మొదటి పది జమాఅత్‌లు. కోయంబత్తూర్ (తమిళ నాడు), ఖాదియాన్, హైద్రాబాద్, కాలీకట్, మన్‌జేరి, మేళపాలెమ; బంగళూరు, కలకత్తా, కరులాయి, కేరంగ్.

అల్లాహ్ తఆలా ఈ త్యాగధనులందరి ధనము, కుటుంబములలో శుభము కలిగించుగాక! గతం కంటే ఎక్కువ త్యాగాలు సమర్పించువారగుదురు గాక! (ఆమీన్)

పాలస్తీనీ ప్రజలను సదా దుఆలలో గుర్తుంచుకోండి, వారిని మరచిపోకండి. స్త్రీలు, పిల్లలు తీవ్ర హింసలకు గురవుతున్నారు. అల్లాహ్ తఆలా త్వరగా వారికి మోక్షము కలిగించుగాక! (ఆమీన్)

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*